జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం 2-8-2025 

జగిత్యాల, ఆగస్టు-01: సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని సాగులో అధిక దిగుబడులు సాధించడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇప్పటికే రైతులకు అనేక సేవలందిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులను సంఘటిత పరిచి మరిన్ని సేవలు అందించేందుకు నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా కృషి చేస్తోంది. అందులో భాగంగా 16 పీఏసీఎస్‌లను రైతు ఉత్పత్తిదారుల సంఘాలుగా ఎంపిక చేసింది. ఎఫ్‌పీవో(ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్)గా గుర్తించిన ఒక్కో పీఏసీఎస్‌కు ఎన్‌సీడీపీ నుంచి తొలి విడతగా రూ.3.16 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆయా సంఘాల్లో ప్రత్యేకంగా కార్యాలయ ఏర్పాటుకు అవసరమైన ఫర్నిచర్, కంప్యూటర్ సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఎంపికైన సొసైటీలకు ప్రతి సంవత్సరం కార్యాలయ నిర్వహణ కోసం రూ.6 లక్షలు, వ్యాపార నిర్వహణ కోసం మరో రూ.5 లక్షలు కలిపి మూడేళ్ల కాలంలో రూ.33 లక్షలను ప్రభుత్వం మంజూరు చేయనుంది. రైతుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ఎఫ్‌పీవోలు పనిచేయనున్నాయి.




# రైతులకు మరింత సహకారం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజాజ్యోతి), ఆగస్టు-01: శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సుల్తానాబాద్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. సుల్తానాబాద్ మండలం చిన్న కల్వల గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు,ఎంపియూపిఎస్, ప్యాక్స్ ఎరువుల గోడౌన్, నారాయణ పూర్ గ్రామంలోని ఎంపిపిఎస్,, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్ వాడి కేంద్రం, సుల్తానాబాద్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, తహసిల్దార్ కార్యాలయాలను కలెక్టర్ పరిశీలించారు.

## విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల ప్రతిపాదనలు తయారు చేయాలి

ఇండ్ల నిర్మాణానికి లబ్దిదారులకు అవసరమైతే లక్ష రూపాయల రుణాలు అందించాలి

రైతులకు సకాలంలో ఎరువులు అందించాలి

మిగతా 4లో...



రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ అధికారుల

## ఆకస్మిక దాడులు

-నిబంధనలు పాటించని రెస్టారెంట్లకు నోటీసులు

-70 కిలోల కుళ్ళిన మాంసం అక్కడే ధ్వంసం

5

## ట్రిబుల్ ఐటీ సీటు సాధించిన విద్యార్థికి అభినందన

**చొప్పదండి, ఆగస్ట్ 1(ప్రజా జ్యోతి):** చొప్పదండి జడ్పీహెచ్ఎస్ (బాలురు)లో పదవ తరగతి చదివిన విద్యార్థి దీకొండ యశ్వంత్ మహబూబ్ నగర్ లోని త్రిబుల్ ఐటీలో సీటు సాధించాడు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో హెచ్ఎం వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుండి త్రిబుల్ ఐటీ సీటు సాధించిన ఏకైక విద్యార్థి యశ్వంత్ అని అభినందించారు. చురుకైన, క్రమశిక్షణ గల విద్యార్థి అని, పేద కుటుంబం అయినా ఇష్టంతో చదివి తను అనుకున్న లక్ష్యాన్ని సాధించాడని అన్నారు. యశ్వంత్ ని ఆదర్శంగా తీసుకుని ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, జలపతి, జలీల్, పద్మ, పుష్పలత, సత్యనారాయణ, శారద, సుధారాణి, షరీఫ్ పాష, వీరెందర్, శారద, సమత, క్రిష్ణ, లక్ష్మి, వేణుమాధవ్, ఫర్జానా పాల్గొన్నారు.



## ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్



**కొడిమ్యాల,ఆగస్ట్ 01,(ప్రజాజ్యోతి):** పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మీ,షాధి ముబారక్ ఉన్నదని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ వద్ద వివిధ గ్రామాలకు సంబంధించి 57 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాధి ముబారక్,18 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతీ పేదింటి ఆడబిడ్డకు మేలు చేసే దిశగా కాంగ్రెస్ పనిచేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కిరణ్ కుమార్,ఎంపీడీవో స్వరూప,ఏఎంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,ఆర్ఐ కరుణాకర్,నాయకులు చిలివేరి నారాయణ,గోల్కొండ రాజు,మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి దేవాలయంలో కొనసాగుతున్న శ్రావణమాస వేడుకలు

**కోరుట్ల ఆగస్ట్ 01 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల పట్టణంలోని ఆదర్శ్ నగర్ శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శ్రావణమాస వేడుకల్లో శుక్రవారం భాగంగా అమ్మవారికి పసుపు కొమ్ములతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, శ్రీపెరంబదూరి శ్రీనివాస్ లు మాట్లాడుతూ మహిళల సౌభాగ్య వృద్ధికై శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా పసుపు కొమ్ములతో అర్చన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మహిళలు నిండు నూరేళ్ళ సౌభాగ్యంతో ఉండాలనసే సంకల్పంతోనే పసుపు కొమ్ములతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రావణ మాస వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకుడు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర దంపతులతో పాటు ఎలిశెట్టి భూమారెడ్డి, ముత్యాల గంగాధర్, పురుషోత్తం, కోటగిరి మహేష్, ఇల్లెందుల వెంకట్రాములు, వెంకటేశ్వరరావు, చిలుక గంగాధర్, భూమయ్య, చందు, శ్రీనివాస్, శేఖర్, మనోహర్, సతీష్, అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, శ్రీపేరంబదూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి మంత్రి వివేక్ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**గోదావరిఖని , జూన్ 1(ప్రజా జ్యోతి):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శనివారం రాష్ట్ర కార్మిక,గనులు,ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేకానందకు మాల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల జిల్లా అధ్యక్షులు బద్దం దానియల్,జనవిజ్ఞాన పరిషత్ అధ్యక్షులు ఎరుకల లక్ష్మణ్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చిన్నాభిన్నం అయిన మాల సోదరులను ఏకతాటిపైకి తీసుకువచ్చిన మాల ముద్దుబిడ్డ వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి వచ్చిన సందర్భంగా వెంకటస్వామికి పౌర సన్మానం ఏర్పాటు చేశామన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు,అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలనికోరారు. విలేఖరుల ఈ సమావేశంలో నాయకులు జూపాక పోషం,తుమ్మాటి ఆనంద్ కుమార్,కడమండ శ్రీహరి,సోగాల వెంకటి,మర్రి ఐలయ్య,కొండ కుమార్,దాసరి రామస్వామి,కోల కనకయ్య,మల్లేపల్లి నగేష్,పిట్టల వెంకటి,నంది నరేష్,దాసరి కిష్టయ్య,కత్తెరమల్ల రమేష్,గడ్డం వెంకటేశ్వర్లు,నూకల మొండయ్య పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే సంజయ్ రైతు వేదిక బహిరంగ చర్చకు సిద్ధమా

### ఏఎంసి చైర్మన్ అంజిరెడ్డి, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, తిరుమల గంగాధర్



**కోరుట్ల ఆగస్ట్ 01 ప్రజాజ్యోతి ప్రతినిధి:** యూరియా పంపిణీ పై అసత్యపు ఆరోపణలు చేస్తూ అబద్ద ప్రచారాలతో కోరుట్ల నియోజకవర్గ రైతాంగాన్ని అయోమయానికి గురి చేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ నేడు శనివారం కోరుట్ల మండలం అయిలాపూర్ రైతు వేదికలో బహిరంగ చర్చకు సిద్ధం కావాలని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విసిరిన సవాల్ ను స్వీకరించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ లు డిమాండ్ చేశారు. కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శనివారం అయిలాపూర్ రైతు వేదికలో జరిగే చర్చకు రావాలని కోరారు. లేదంటే మరో తేదీ, టైం మీరే ఫిక్స్ చేయాలని, నియోజకవర్గంలో ఎక్కడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వల్లే నర్సయ్య, వెంకటేశ్వర దేవాలయ చైర్మన్ ఏతిరాజం నర్సయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, శ్రీరాముల అమరేందర్, ఏఆర్ అక్బర్, ముంజ రాజా గౌడ్, చిట్యాల లక్ష్మీనారాయణ, ఎండి వాసిద్, ఎం ముజీబిద్, ఎం ఆయూబ్, వెంకటేష్, మేదరి లక్ష్మణ్, ఏనుగు రాకేష్ రెడ్డి, కటుకం దివాకర్, నేమూరి భూమయ్య, ఎండి రసూల్, ఎండి నజ్జు, గుగ్గిల సురేష్, తోట మహేష్, రమేష్, రాకేష్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ ఉద్యోగులకు సన్మానాలు

**జగిత్యాల ఆగస్టు 1 (ప్రజా జ్యోతి) :** జిల్లాలో జులై నెలలో ఉద్యోగ విరమణ చెందిన పలువురు ఉద్యోగులను తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానాలు నిర్వహించారు. ఆ ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకి తమ అసోసియేషన్ లో సభ్యత్వం కల్పించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులకు సత్వరంగా పెన్షనరీ ప్రయోజనాలు కల్పించాలని ప్రభుత్వంను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్,అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వెలముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎండీ సుజాయిత్ ఎన్నిక

**కోరుట్ల,ఆగస్టు 01 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన ఉపాధ్యక్షులుగా ప్రజాజ్యోతి రిపోర్టర్ ఎండీ.సుజాయిత్ అలీని కార్యవర్గ సభ్యుల తీర్మానంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్వర్ సిద్దికి తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సుజాయిత్ అలీ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. సభ్యుల సహాయ సహకారాలతో అసోసియేషన్ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు.



# జులై నెల ఆర్జీ-3, అడ్రియాల ఏరియాల ఉత్పత్తి వివరాలు వెల్లడించిన జీఎంలు

**రామగిరి, ఆగస్ట్ 01 (ప్రజాజ్యోతి) :** సింగరేణి బొగ్గు సంస్థకు చెందిన రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో జూలై నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను సంబంధిత ఏరియా జనరల్ మేనేజర్లు నరేంద్ర.సుధాకర్ రావు, కొలిపాక.నాగేశ్వర్ రావులు ప్రకటనల ద్వారా వెల్లడించారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనలో భాగంగా నిత్యం కృషి చేస్తున్న ఉద్యోగుల పట్టుదలే సింగరేణి ప్రగతికి మూలస్తంభంగా నిలుస్తోందని వారు ప్రశంసించారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో ప్రధాన పాత్ర పోషించిన ఉద్యోగులను, కార్మికులను అభినందించారు. భవిష్యత్తులోనూ భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఉత్పత్తినీ కొనసాగించాలని సూచించారు. వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ నిరంతర ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. అదేవిధంగా కొత్తగా బదిలీపై చేరుతున్న ఉద్యోగులు సీనియర్ల సూచనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. **గనుల వారీగా వివరాలు :రామగుండం%-%3 ఏరియా :** నిర్దేశించిన 4.40






లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 3.22 లక్షల టన్నులు (73%) ఉత్పత్తి, 9.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి.కు గాను 13.07 లక్షల క్యూబిక్ మీటర్లు (138%) మట్టి తవ్వకం, 4.79 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసిందన్నారు. %వాజ-%1 గని : లక్ష్యం - 2.40 లక్షల టన్నులు, సాధన - 1.85 లక్షల టన్నులు (77%)%వాజ-%2 గని : లక్ష్యం- 2.00 లక్షల టన్నులు, సాధన - 1.37 లక్షల టన్నులు (69%)**అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ :** లక్ష్యం 1.35 లక్షల టన్నులకు గాను, 0.13 లక్షల టన్నులు (10%). 0.03 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసిందనీ పేర్కొన్నారు.

# రూ. 20 కోట్లతో 170 అంగన్వాడీ కేంద్రాలకు నిధులు మంజూరు

**ప్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు సిద్ధం..... జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**పేదలకు విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం ......నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి**

**తంగళ్ళపల్లి ఆగస్టు 1 (ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని వివేకానంద కాలనీలో, పాత వాడ లలో, డీఎంఎఫ్టీ నిధులతో నూతనంగా నిర్మించిన 3 అంగన్వాడీ కేంద్రాల భవనాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కే కే మహేందర్ రెడ్డి తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో మొత్తం 585 అంగన్వాడీ కేంద్రాలు ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్నాయని , డీఎంఎఫ్టీ నిధులు రూ. 20 కోట్లతో జిల్లాలోని ఆయా మండలాల్లో మొత్తం 170 అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు, సిరిసిల్ల నియోజకవర్గం పరిధిలో మొత్తం 49 కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. అన్ని భవనాలు రానున్న ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఇందులో భాగంగా తంగళ్ళపల్లి లో అంగన్వాడి భవనాలను ప్రారంభించామన్నారు . భవనం త్వరగా పూర్తి చేసేలా విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలుపుతున్నమన్నారు. అనంతరం సిరిసిల్ల



నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూప్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు, నూతన భవనాలు నిర్మించి, మౌలిక వసతులు కల్పిస్తుందని, పిల్లలు ఆడుతూ...పాడుతూ విద్యను అభ్యసించే అవకాశం వస్తుందన్నారు, పేదవారికి విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అనంతరం అంగన్వాడి పిల్లల చేత గేయాలను పాడించి వారితో ముచ్చటించారు, తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా వాల్ పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఈ. ఈ పి. ఆర్ సుదర్శన్ రెడ్డి, తహసిల్దార్ జయంత్ కుమార్,ఎంపీడీవో లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, ఏఎంసి వైస్ చైర్మన్ నేరళ్ళ నర్సింగం గౌడ్, ఏఎంసి డైరెక్టర్ లు ఆరేపల్లి బాలు, పొన్నాల పరుశురాం, కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, మునిగల రాజు, జూపల్లి రాజేశ్వర్ రావు, పొన్నం లక్ష్మణ్ గౌడ్, ఎగుర్ల ప్రశాంత్, గడ్డం మధుకర్, గుగ్గిళ్ళ భరత్ గౌడ్, రాపెల్లి ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీవన్ లో 104శాతం బొగ్గు ఉత్పత్తి

**సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్**

**గోదావరిఖని , ఆగస్టు 1(ప్రజా జ్యోతి) :** సింగరేణి ఆర్జీవన్ ఏరియాలోని భూగర్భ గనులు,ఓసిపి5 లో జూలై నెలలో 104 శాతం బొగ్గు ఉత్పత్తి అయినట్లు ఆర్జీవన్ జిఎం డి.లలిత్ కుమార్ తెలిపారు.శుక్రవారం స్థానిక జిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జూన్ నెలలో వివిధ కారణాల వల్ల బొగ్గు ఉత్పత్తి తగ్గినప్పటికీ ఆగస్టులో ఉత్పత్తి మెరుగుపడినట్లు చెప్పారు.డిస్ట్రిక్ట్ ప్రిపరేషన్ కారణంగా 2వ గనిలో బొగ్గు ఉత్పత్తి తగ్గిందని త్వరలో ఈ సమస్యను అధిగమించి బొగ్గు ఉత్పత్తిని మెరుగుపరుస్తామని పేర్కొన్నారు.11ఇంక్లైన్ లో 3వ కంటిన్యూ మైనర్ ను త్వరలో ఏర్పాటు చేస్తామని,ఇందుకోసం అన్ని పర్యావరణ అనుమతులు లభించాయన్నారు.గ్యాస్ నియోగదారులు రీ కేవైసీ తప్పకుండా చేసుకోవాలని,సి పి ఆర్ ఎం ఎస్ రెన్యువల్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.బొగ్గు ఉత్పత్తి మాత్రమే కాకుండా కార్మికులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని,సోషల్ రెస్పాన్సిబులిటీ కింద పరిసర ప్రాంతాల అభివృద్ధికి కృషి




చేస్తున్నట్లు సీఎం చెప్పారు.విలేకరుల ఈ సమావేశంలో ఎస్.ఓ.టు జిఎం ఆంజనేయ ప్రసాద్,పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి,ఏజీఎం ఐఈడి ఆంజనేయులు,డిజీ.ఎం ఏరియా వర్క్ షాప్ జితేందర్ సింగ్,ఇతర అధికారులు ధన లక్ష్మి బాయి,వీరా రెడ్డి,వేణు,శ్రావణ్ కుమార్,ఫిరోజ్ ఖాన్ పాల్గొన్నారు.

## మెరుగైన సేవలు అందేలా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలి

**రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ**

**గోదావరిఖని , ఆగస్టు 1(ప్రజా జ్యోతి) :**ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందేలా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ వార్డు అధికారులకు సూచించారు.రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం వార్డు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌర సేవలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.కార్పొరేషన్ నిర్వహణకు మూలమైన ఆస్తిపన్ను,ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల ను లక్ష్యానికి అనుగుణంగా పెంచాలని సూచించారు.మొండి బకాయల వసూళ్లకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.మంచి పని తీరు కనబరిస్తే పదిహేనవ ఆర్థిక సంఘం పెర్ఫార్మెన్స్ గ్రాంట్స్ కూడా నగర పాలక సంస్థ కు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు.ఈ సమావేశంలో కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,ఆర్ ఓ ఆంజనేయులు,ఆర్ ఐ లు శంకర్ రావు,ఖాజా పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికురాలిగా మాజీ కార్పొరేటర్

**ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించిన సుమలత**



**గోదావరిఖని , ఆగస్టు 1(ప్రజా జ్యోతి):** రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత వినూత్నంగా నిరసన తెలిపారు.కార్పొరేషన్ పారిశుద్ధ సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.డివిజన్ లో చెత్త సేకరణకు సంబంధించిన వాహనాలు రాకపోవడంతో స్వయంగా తానే రంగంలోకి దిగారు.డివిజన్ లోని ఇంటింటికి స్కూటర్ పై వెళ్లి చెత్తను సేకరించారు.ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపే చెత్త సమస్యను పరిష్కరించడంలో కార్పొరేషన్ అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు.నెల రోజులుగా చెత్త సేకరించడం లేదని,ఈ విషయంపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి ప్రయోజనం కలగలేదన్నారు.అధికారులు గానీ,కార్పొరేషన్ సిబ్బంది గానీ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.చేసేది ఏమీ లేక తానే స్వయంగా తన స్కూటీకి రెండు డబ్బాలను అమర్చుకొని చెత్తను సేకరిస్తున్నట్లు చెప్పారు.రోడ్లపై చెత్త కుప్పలుగా పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని,ఇప్పటికే జ్వరాలు విజృంభిస్తున్న సమయంలో అధికారులు పూర్తిగా కమిషన్లకు అలవాటు పడి ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం గా వ్యవహతీస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించాలని లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన ఆందోళన చేపడదామని హెచ్చరించారు.

## ప్రశ్నిస్తే సహాయ నిరాకరణ.. భజన చేస్తే మందు.. విందు..

**చొప్పదండి,ఆగస్టు1(ప్రజా జ్యోతి):**

నియోజకవర్గ కేంద్రమైన చొప్పదండిలో విచిత్రమైన రాజకీయాలు నడుస్తున్నాయి. వివక్షత పై, సమస్యలపై నిలదీస్తే.. వారికి సహాయ నిరాకరణ.. చేస్తున్నారు.భజన చేసే వారికి పార్టీ కార్యాలయాల్లో, నాయకుల ఇళ్లల్లో మందు, విందు ఏర్పాటు చేస్తున్నారు. ప్రజా సమస్యలపై గాని అభివృద్ధి కార్యక్రమాలపై గాని సూచనలు సలహాలు అందిస్తే దానికి ప్రజా ప్రతినిధులు గతంలో సానుకూలంగా స్పందించేవారు. కానీ నేటి ప్రజా ప్రతినిధులు కొందరు దాని వ్యక్తిగతంగా తీసుకుంటూ సమస్యలపై, పలు కార్యక్రమాలపై సూచనలు చేసే వారిని “అశ్రద్ధ” చేస్తూ రాజకీయం చేస్తున్నారు. పలువురి అనైక్యతను ఆసరా చేసుకుంటూ “విభజించి పాలించు” రాజకీయాలు చేస్తున్నారు. తమకు నచ్చిన వారికి మందు, విందు ఇవ్వడం వారి ఇష్టం. ఎవరికి అభ్యంతరం ఉండదు. కానీ వివక్షతపై, ప్రజా సమస్యలపై స్పందిస్తే టార్గెట్ చేయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. వారికి సమాచార సేకరణలో “సహాయ నిరాకరణ”చేయటం ఎంతవరకు సబబు అని అన్నారు. ఒక ప్రజా ప్రతినిధి ఆదేశాల మేరకు మండల స్థాయి నాయకుడు ఒకరు తమను జోకే(భజన) బృందానికి విందు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ కార్యకర్తలే చెప్పారు.

## ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాల అందించడం పై దృష్టి పెట్టాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**3 నెలలో కార్పొరేషన్ పరిధిలో పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి**

**విద్యా బోధనలు ఏఐ టూల్స్ వాడకం పట్ల అవగాహన పెంచుకోవాలి**

**జిల్లాలో మెరుగైన విద్య అమలు పై రామగుండం చెందిన ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఆగస్టు 01:** ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాల అందించడం పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో మెరుగైన విద్య అమలు పై రామగుండం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. మన జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై ఉపాధ్యాయుల నుంచి సలహాలు సూచనలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలలో ప్రతి రోజు పిల్లల కు ఏఐ ల్యాబ్ లో కనీసం 20 నిమిషాలు హాజరయ్యే విధంగా షెడ్యూల్ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థి ప్రమాణాలు పెంచేందుకు ఏఐ టూల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు రాబోయే 5 సంవత్సరాల పాటు ఎటువంటి మార్పులు చేయాల్సిన అవసరం లేకుండా అవసరమైన మౌలిక వసతుల కల్పన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలలో 30 శాతం విద్యార్థులు చురుగ్గా ఉంటారని, కొంచెం ఉపాధ్యాయులు శ్రద్ధ పెడితే మరో 40 శాతం విద్యార్థులు సైతం బాగా చదువుతారని, మిగిలిన 30 శాతం విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించడం చాలెంజ్ గా తీసుకుని ఉపాధ్యాయులు పని చేయాలని, చివరి విద్యార్థి వరకు మనం చెప్పే పాఠాలు అర్థాలు కావాలని అన్నారు. తరగతి గదిలో బోధన లో పిల్లలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించి అన్ అకాడమీ పనులు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులు 3 నెలలో పూర్తి చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థులకు తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. ఎఫ్.ఆర్.ఎస్ విధానం వల్ల ఉపాధ్యాయుల చాలా వరకు పని భారం తగ్గుతుందని అన్నారు .పాఠశాల సంబంధించి సంపూర్ణ వివరాలు యూ.ఐ.డి.సి పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు.విద్యార్థులు వర్క్ బుక్ ఉపయోగించేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు చదవడం తో పాటు చదివింది అర్థం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు కంప్రహెన్షన్ స్కిల్ వస్తే గణితం సైన్స్ సోషల్ బాగా అర్థం చేసుకుంటారని, బేసిక్ విద్యా ప్రమాణాల పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

### బాల భవిత హెల్త్ క్యాంప్



**తంగళ్ళపల్లి ఆగస్టు 1 ( ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండల కేంద్రం లో గల మైనార్టీ గురుకుల పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఆధ్వర్యం లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బాల భవిత కార్యక్రమం ద్వారా విద్యార్థులకు హెల్త్ చెకప్ నిర్వహించారు.ఈ యొక్క క్యాంప్ ద్వారా 91 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి వారికి హెల్త్ కార్డులు అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అఫీజా, డాక్టర్ లక్ష్మీ ప్రసన్న , ఏఎన్ఎం ప్రమీల , జ్యోతి,స్కూల్ సిబ్బంది మరియు ఆశా వర్కర్ లు లక్ష్మి, మానస తదితరులు పాల్గొన్నారు.

## నేడు చొప్పదండిలో టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా విద్యార్థులకు సైకిళ్ల అందజేత**

**రైతుల ఖాతాలో కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును జమ చేయనున్న కేంద్ర మంత్రి**

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 01, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ స్కూళ్లలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అందులో భాగంగా రేపు (శనివారం) చొప్పదండి నియోజకవర్గంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ప్రధానమంత్రి “నరేంద్రమోదీ కానుక” పేరుతో చేస్తున్న ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు జిల్లాకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, బీజేపీ నాయకులు హాజరుకానున్నారు. సైకిళ్ల పంపిణీ ప్రభుత్వ కార్యక్రమం కాదు. బండి సంజయ్ కుమార్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారు. అయితే ఈ సైకిళ్ల పంపిణీలో అవకతవకలకు తావు లేకుండా నేరుగా టెన్త్ విద్యార్థులకే అందాలనే లక్ష్యంతో ఆయా సైకిళ్లను సంబంధిత జిల్లాల కలెక్టర్లకు అందజేస్తున్నారు. వారి ద్వారా నేరుగా ప్రభుత్వ పాఠశాలల్లోని టెన్త్ చదివే విద్యార్థులందరికీ పంపిణీ చేస్తారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 20 వేలకుపైగా సైకిళ్లను బండి సంజయ్ పంపిణీ చేస్తున్నారు. ఇప్పటికే కరీంనగర్, సిరిసిల్ల, హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ స్కూళ్లకు వెళ్లి టెన్త్ చదివే బాల, బాలికలకు నేరుగా సైకిళ్లను అందజేస్తున్నారు. రేపటి నుండి చొప్పదండి నియోజకవర్గంలో ఈ సైకిళ్ల పంపిణీని చేపట్టనున్నారు. చొప్పదండి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో చేపట్టిన ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈరోజు చొప్పదండి విచ్చేసిన బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు పార్టీ నాయకులతో కలిసి ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. విద్యార్థులకు ఏ ఇబ్బంది లేకుండా దాదాపు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఉదయం 11 గంటలకు బండి సంజయ్ చేతుల మీదుగా విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేయనున్నారు. అంతకుముందు చొప్పదండి పట్టణంలో ‘ప్రధానమంత్రి కిసాన్ ఉత్సవ్ దివస్’ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొని రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును జమ చేయనున్నారు. **టెన్త్ విద్యార్థులకే ఎందుకంటే....** ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే పిల్లలు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే ఉంటారనే విషయం తెలిసిందే. తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ విషయానికొచ్చే సరికి స్కూల్ వేళలు ముగిసిన తరువాత స్పెషల్ క్లాస్ లకు హాజరు కావాల్సి ఉంటుంది. దీనివల్ల పొద్దుపోయేదాకా స్కూళ్లోనే ఉండాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేయనుండటం విశేషం.

## విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల ప్రతిపాదనలు తయారు చేయాలి**

**ఇండ్ల నిర్మాణానికి లబ్దిదారులకు అవసరమైతే లక్ష రూపాయల రుణాలు అందించాలి**

**రైతులకు సకాలంలో ఎరువులు అందించాలి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఆగస్టు-01:** శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సుల్తానాబాద్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. సుల్తానాబాద్ మండలం చిన్న కల్వల గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు,ఎంపియూపిఎస్, ప్యాక్స్ ఎరువుల గోడౌన్, నారాయణ పూర్ గ్రామంలోని ఎంపిపిఎస్,, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్ వాడి కేంద్రం, సుల్తానాబాద్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, తహసిల్దార్ కార్యాలయాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నారాయణపూర్ గ్రామంలోని హపాఠశాలల వద్ద శిథిలావస్థలో ఉన్న భవనాల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సుల్తానాబాద్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి రాబోయే ఐదేళ్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. సుల్తానాబాద్ మండలంలో 526 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, 94 ఇండ్లు బేస్మెంట్ వరకు పూర్తయ్యాయని అన్నారు. చిన్న కల్వల గ్రామం లో మంజూరైన 15 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని, లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు గజాల నుంచి 600 చదరపు గజాల స్థలం లోకి నిర్మించుకోవాలని అన్నారు. ఇంటి నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణలో ఉండేలా చూడాలని అన్నారు.ఎరువుల గోడౌన్ లో స్టాక్ పరిశీలించిన కలెక్టర్ రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని, ఎవరైనా రైతులు పాస్బుక్ తీసుకురాకుండా వస్తే వారిని తిరిగి పంపవద్దని వారు ఎక్కడ సాగు చేస్తున్నారు తెలుసుకొని కావాల్సిన ఎరువులు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ ఆసుపత్రిలో ఫార్మసీ, ఔట్ పేషెంట్ వార్డు, జనరల్ వార్డు, పిల్లల వార్డు, గర్భిణీ మహిళలకు వార్డు ను పరిశీలించారు. సుల్తానాబాద్ ఆసుపత్రిలో నెలకు 29 ప్రసవాలు జరుగుతున్నాయని తెలుసుకున్న కలెక్టర్ అవసరమైన అదనపు సిబ్బంది, స్కాన్ మిషన్ మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం సుల్తానాబాద్ తాహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి లో వచ్చిన ఆన్లైన్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, తహసిల్దార్ బషీరుద్దిన్,మండల పంచాయతీ అధికారి సమీర్ రెడ్డి, సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, పంచాయతీరాజ్ ఏఈ సచిన్, మండల విద్యాశాఖ అధికారి రాజయ్య , మండల వ్యవసాయ అధికారి నాగార్జున, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక దాడులు

**-నిబంధనలు పాటించని రెస్టారెంట్లకు నోటీసులు**

**-70 కిలోల కుళ్ళిన మాంసం అక్కడే ధ్వంసం**



**రాజన్న సిరిసిల్ల ఆగస్టు -1(ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ తర్వాత ఉన్నతాధికారులు మరియు డైరెక్టర్ ఐపిఎం డాక్టర్ సి శివలీల ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ పి. రోహిత్ రెడ్డి , ఎస్. శ్రీశిక ,పి.స్వాతి,వి.అంకిత్ రెడ్డి లతో కూడిన బృందం వేములవాడ మండల కేంద్రంలో గల తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఆకస్మికంగా తనిఖీ చేయగా పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో భోజనం తయారు చేయడం, కిటికీలకు మెష్ లేకపోవడం,పెస్ట్ కంట్రోల్ పాటించకపోవడం, అపరిశుభ్రంగా ఉన్నటువంటి రిఫ్రిజిరేటర్లలో నిలువ చేసిన దుర్వాసనతో కూడిన మాంసపు ఉత్పత్తులను భారీ మొత్తంలో గుర్తించడం, అలాగే మరియు ఎగ్జాస్టర్ ఫాన్స్ పై నూనెతో కూడినటువంటి నూనె మరియు దుమ్ము ధూళితో పేరుకుపోవడం, ఫుడ్ హ్యాండ్లర్స్ హెయిర్ క్యాప్ మరియు హ్యాండ్ గ్లోవ్స్ ధరించకపోవడం,అపరిశుభ్ర ప్రాంతంలో మూతలు తీసిన దుమ్ము ధూళి ఈగలతో కూడిన వండిన ఆహార పదార్థాలను, కుళ్లిపోయిన ఉడికిన గుడ్లు మరియు హానికర రసాయనాలతో కూడినటువంటి కృత్రిమ రంగులను బిరియాని మరియు ఇతర ఆహార తయారీకి ఉపయోగించడం,గుర్తించడం జరిగింది. రెస్టారెంట్ నందు 20 వేల 500 రూపాయల విలువ గల సుమారు 70 కిలోల నిల్వ ఉంచిన మాంసం, కాలం చెల్లిన టీ పౌడర్ మరియు ఇతర ముడి సరుకులు, లేబుల్ డిఫెన్స్ కలిగినటువంటి కాజు, మసాలా పొడులు, మిగిలి ఉంచిన బిర్యాని, మరియు ఇతర ఆహార పదార్థాలను ప్రజల ఆరోగ్య నిమిత్తం హోటల్ యాజమాన్యాన్ని ఫుడ్ సేఫ్టీ టాస్ఫోర్స్ హెడ్ వి.జ్యోతిర్మయి హెచ్చరించి అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది, మరియు ఎఫ్ఎస్ఎస్ 2006 చట్టం ఉల్లంఘించినందుకుగాను వారికి నోటీసులు జారీ చేశారు. అదేవిధంగా మునిసిపల్ అధికారుల సమన్వయంతో హోటల్ నందు పూర్తిగా అపరిశుభ్ర వాతావరణ ఉన్నందున మరియు ఎఫ్ఎస్ఎస్ చట్టం 2006 మున్సిపల్ చట్టం 2019 ని ఉల్లంఘించినందుకు గాను వేములవాడ మున్సిపల్ అధికారులచే 30 వేల రూపాయల జరిమానా విధించి రెస్టారెంట్ ను సీజ్ చేయించడం జరిగింది. అదేవిధంగా, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గల రుచి హోటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేయగా అపరిశుభ్ర వాతావరణంలో వంటలు చేయడం, ఫుడ్ హ్యాండ్ లెట్స్ గ్లౌజ్ మరియు హెయిర్ క్యాప్స్ ధరించకపోవడం, పండిన ఆహారంపై మూతలు కప్పకపోవడం, ఈగలతో కూడిన ఆహారం ఉండడం, మూతలతో కూడిన డస్ట్ బిన్స్ వాడకపోవడం, పెస్ట్ కంట్రోల్ లేకపోవడం, స్టోర్ రూమ్ లో వంటకు ఉపయోగించేటువంటి నాణ్యతలేని ముడి సరుకులు ఉండడం, కుళ్ళిపోయిన ఫంగల్ ఇన్ఫెస్టేడ్ కాలిఫ్లవర్ క్యారెట్ మరియు ఇతర కూరగాయలు ఆహార తయారీకి ఉపయోగించడం మరియు కాలం చెల్లిన ముడి సరుకులు, హోటల్ యాజమాన్యం కలిగి ఉండాల్సినటువంటి తగిన రికార్డ్స్ మెయింటైన్ చేయకపోవడం తో ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ బృందం 2006 ఉల్లంఘించినందుకు గాను, వారికి నోటీసులు జారీ చేయడం జరిగింది మరియు అనుమానిత ఆహార పదార్థాల శాంపులను సేకరించి పరీక్ష నిమిత్తం హైదరాబాద్ లో గల ల్యాబ్ కు పంపించడం జరిగింది. అదేవిధంగా వెయ్యి రూపాయల విలువగల 5 కిలోల పురుగులతో కూడిన మైదాపిండి, కుళ్లిపోయిన కూరగాయలు, కాలం చెల్లిన ముడి సరుకులను ప్రజల ఆరోగ్యం నిమిత్తం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. నిబంధనలు పాటించని, ప్రభుత్వ అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యాపారాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి.జ్యోతిర్మయి తేల్చిచెప్పారు. వ్యాపారులు నిబంధనలు పాటిస్తూ బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి మరియు టాస్క్ ఫోర్స్ అధికారులు సూచించడం జరిగింది,అలాగే ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.





## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపిన మహిళలు.**

**బి తహసీల్దార్ వినతి పత్రం సమర్పణ**




**ఎల్లారెడ్డిపేట: ఆగస్టు:1 ప్రజా జ్యోతి :**
రాష్ట్రంలో అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఎల్లారెడ్డిపేట లో బిజెపి పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో అనేక మంది మహిళలు ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలలోనెలకు 2500 రూపాయల ఆర్థిక సహాయం,కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా ఒక లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేపీ మహిళా మోర్చా నాయకురాళ్లు కోరారు.ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాట ఇచ్చిన మరిచిన కాంగ్రెస్ పార్టీ హామీలను మరిచి పోవడాన్ని తాము గుర్తు చేయుటకు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు మహిళా మోర్చా నాయకురాళ్లు దాసరి పూర్ణిమ,దుంపెన స్రవంతిలు తెలిపారు.మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరుతూ ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కు వినతి పత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ తో పాటు జిల్లా బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి దుంపెన స్రవంతి, మండల కార్యదర్శి చింతల లహరి ,మాజీ ఎంపిటిసి ధరావత్ రజిత, బూత్ అధ్యక్షులు మాలవత్ స్వరూప, జోనకంటి తేజశ్రీ, అనేక మంది మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగారంలో బోరుబావి త్రవ్వకం ప్రారంభం



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు1: (ప్రజా జ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామంలో ప్రజలకు నీటి సౌకర్యానికి అవసరమయిన బోర్ వేల్ ను బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి ప్రారంభించారు. కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎం పి బండి సంజయ్ కుమార్ ఎం పి లాడ్స్ నిధులను మంజూరు చేయగా అట్టి నిధులతో సింగారం గ్రామంలో బోర్ వేల్ త్రవ్వకాలను బీజేపీ నాయకులు ప్రారంభించారు.గ్రామంలో ప్రజలకు నీటి ఇబ్బందులను తొలగించుటకు బోర్వేల్ త్రవ్వకాలకు నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరిన వెంటనే కేంద్ర మంత్రి బండిసంజయ్ కుమార్ బోర్ వేల్ కు నిధులు మంజూరు చేశారని అందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ బండిసంజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల బీజేపీ అధ్యక్షులు రేపాక రామ చంద్రారెడ్డి,స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ పొన్నాల తిరుపతిరెడ్డి ,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి,జిల్లా కార్యదర్శి బందారపు లక్ష్మారెడ్డి, ముస్తాబాద్ మండల అధ్యక్షులు సౌల క్రాంతి కుమార్ ,మండలప్రధాన కార్యదర్శి దాసరి గణేష్, నంది నరేష్, గ్రామ మాజీ సర్పంచ్ మంగోలి నరసయ్య, శ్రీనివాస్ గౌడ్, వంతడుపుల సుధాకర్, తిరుపతి, బాలాగౌడ్, ఉడుగుల యాదగిరి, ప్రదీప్ రెడ్డి, కుమార్ ,వంగల రాజు, దయాకర్, దిలీప్, సిరిసిల్ల వంశీచరణ్ గౌడ్, తిరుపతి, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**45 వాహనాలు స్వాధీనం**






**కరీంనగర్ క్రైం, ఆగస్టు 01 ,ప్రజాజ్యోతి:**
కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లిలో శుక్రవారం పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ ఆపరేషన్‌లో పేపర్లు సరిగా లేని 43 బైకులు,2 ఆటోలను పట్టుకున్నారు,ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌడ్ ఆలం స్థానిక ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించి సైబర్ నేరం జరిగిన గంట లోపల 1930 నంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసి తిరిగి పొంద వచ్చని తెలిపామన్నారు.మాదక ద్రవ్యాలను దుర్వినియోగం చేయడం.వాటిని అక్రమంగా రవాణా చేయడం అమ్మకం.వినియోగించడం చట్ట ప్రకారం నేరమని తెలిపి వాటి వలన కలిగే దుష్పరిణామాలపై స్థానికులకు అవగాహన కల్పించారు.చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యక్తులపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ ఆపరేషన్ లో టౌన్ ఏసీపీ వెంకటస్వామి,ఇన్స్పెక్టర్లు నిరంజన్ రెడ్డి,శ్రీలత, పుల్లయ్య, ప్రదీప్ కుమార్,150 మంది పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్బిఐ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ను సత్కరించిన

### మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



**కాలువ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 1:**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల ఎస్బిఐ బ్యాంకు లో నూతనంగా వచ్చిన ఫీల్డ్ ఆఫీసర్ను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ శుక్రవారం రోజున శాలువాతో ఘనంగా సత్కరించారు ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జ వీణ సదయ్య నరేందర్ తదితరులు ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఏపీఎంకు ఘన సన్మానం



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి:**
ఆగస్టు ఒకటి కాల్వ శ్రీరాంపూర్ మండలంలో వెలుగు కార్యాలయంలో ఏపిఎంగా విధులు నిర్వహించి బదిలీపై సూత్రానబాదు వెళుతున్న ఏపిఎం ఆషాడపు కనకయ్యను సిబ్బంది శాలువాలతో ఘనంగా శుక్రవారం రోజున సత్కరించారు ఈ కార్యక్రమంలో సీసీలు శారద నిర్మల హరికృష్ణ తిరుమల కనుక తార తాజుద్దీన్ చంద్రకళ రవళి ఎమ్మెస్ ఓ బీ లు మౌనిక వరలక్ష్మి వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బెల్టులు అందజేత



**కరీంనగర్ రూరల్, ఆగస్టు 01 ,ప్రజాజ్యోతి:**
మండలంలోని ఎలబోతారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా బీజేపీ నాయకులు వేల్పుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం బెల్టులు,టై,బ్యాడ్జీలు అందజేశారు, ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు బెల్టులు అందజేయటం చాలా ఆనందంగా ఉందని, పాఠశాలకు ఎలాంటి అవసరం ఏర్పడిన సహాయం చేయడంలో ముందు ఉంటారని తెలిపారు,ఈ కార్యక్రమంలో ప్రాధానోపాధ్యాయులు సాగర్, గ్రామ కార్యదర్శి కిరణ్, సామాజిక కార్యకర్త కరివేద వేణుమాధవ రెడ్డి, బీజేపీ నాయకులు, గ్రామస్థులు మల్లెతుల దేవేందర్, దారం జగన్నాథ రెడ్డి, ఏమిరెడ్డి మధుసూదన్ రెడ్డి,బొద్దుల వెంకటేశం, పంబాల లక్ష్మణ్, పుట్ట కొమురయ్య, పున్నం కిరణ్, వాసాల ప్రసాద్, ఆడెపు శ్రీకాంత్, చల్ల సాయిపవన్ రెడ్డి, అనసూరి ప్రవీణ్, గుజ్జేటి రవి, జెట్టి సాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

# చొప్పదండిలో టెన్త్ విద్యార్థులకు నేడు సైకిళ్ల పంపిణీ

### కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా విద్యార్థులకు సైకిళ్ల అందజేత

### రైతుల ఖాతాలో కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును జమ చేయనున్న కేంద్ర మంత్రి



**చొప్పదండి ఆగస్టు1(ప్రజా జ్యోతి):** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ స్కూళ్లలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పంపిణీ చేస్తున్నారు.అందులో భాగంగా చొప్పదండి నియోజకవర్గంలో శనివారం సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ప్రధానమంత్రి "నరేంద్రమోదీ కానుక" పేరుతో చేస్తున్న ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు జిల్లాకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, బీజేపీ నాయకులు హాజరుకానున్నారు. సైకిళ్ల పంపిణీ ప్రభుత్వ కార్యక్రమం కాదు. బండి సంజయ్ కుమార్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారు. అయితే ఈ సైకిళ్ల పంపిణీలో అవకతవకలకు తావు లేకుండా నేరుగా టెన్త్ విద్యార్థులకే అందాలనే లక్ష్యంతో ఆయా సైకిళ్లను సంబంధిత జిల్లాల కలెక్టర్లకు అందజేస్తున్నారు. వారి ద్వారా నేరుగా ప్రభుత్వ పాఠశాలల్లోని టెన్త్ చదివే విద్యార్థులందరికీ పంపిణీ చేస్తారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 20 వేలకుపైగా సైకిళ్లను బండి సంజయ్ పంపిణీ చేస్తున్నారు. ఇప్పటికే కరీంనగర్, సిరిసిల్ల, హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ స్కూళ్లకు వెళ్లి టెన్త్ చదివే బాల, బాలికలకు నేరుగా సైకిళ్లను అందజేస్తున్నారు. శనివారం నుండి చొప్పదండి నియోజకవర్గంలో ఈ సైకిళ్ల పంపిణీని చేపట్టనున్నారు. చొప్పదండి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో చేపట్టిన ఈ సైకిళ్ల పంపిణీకార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు పార్టీ నాయకులతో కలిసి ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం పర్యవేక్షించారు. విద్యార్థులకు ఏ ఇబ్బంది లేకుండా దాదాపు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. శనివారం ఉదయం 11 గంటలకు బండి సంజయ్ చేతుల మీదుగా విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేయనున్నారు. అంతకుముందు చొప్పదండి పట్టణంలో 'ప్రధానమంత్రి కిసాన్ ఉత్సవ్ దివస్' కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొని రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును జమ చేయనున్నారు. **టెన్త్ విద్యార్థులకే ఎందుకంటే....**ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే పిల్లలు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే ఉంటారనే విషయం తెలిసిందే. తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ విషయానికొచ్చే సరికి స్కూల్ వేళలు ముగిసిన తరువాత స్పెషల్ క్లాస్ లకు హాజరు కావాల్సి ఉంటుంది. దీనివల్ల పొద్దుపోయేదాకా స్కూళ్లోనే ఉండాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేయనుండటం విశేషం.

## బిసి బాలుర వసతిగృహాన్ని ఆకస్మికంగా సందర్శించిన సుడా చైర్మన్

### బాలురతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి





**కరీంనగర్ బ్యూరో ,ఆగస్టు 01, (ప్రజాజ్యోతి):**
ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా తెలుసుకోవడం కోసం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముకరంపుర లోని కళాశాల స్థాయి బిసి బాలుర వసతిగృహాన్ని ఆకస్మికంగా సందర్శించారు.బాలురతో కలిసి సహపంక్తి భోజనం చేసిన నరేందర్ రెడ్డి నాణ్యమైన భోజనం అందించే విషయంలోగానీ మెనూ ప్రకారం ఆహారం అందించే విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని వార్డెన్ కు సూచించారు. మద్యాహన్నం ఇవ్వాల్సిన మెనూలో కొన్ని మద్యాహన్నం ఇవ్వకుండా సాయంత్రం ఇస్తున్నామని వార్డెన్ పేర్కొనగా అలా కాకుండా మెనూ ప్రకారం ఎప్పుడు ఏది ఇవ్వాలో అది ఇవ్వాల్సిందే అని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచిందని ఎక్కడ కూడా రాజీ పడకుండా మంచి నాణ్యమైన భోజనం అందించాలని నరేందర్ రెడ్డి సూచించారు.సుడా చైర్మన్ ఆకస్మికంగా సందర్శించడంతో సంభందిత సిబ్బంది హడావిడి చేశారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



**కరీంనగర్ క్రైం, ఆగస్టు 01 ,ప్రజాజ్యోతి:**
ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన కరీంనగర్ బస్టాండ్ అవుట్ గేట్ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. కరీంనగర్ వన్ టౌన్ సిఐ బిల్ల కోటేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం రామడుగు మండలం వన్నారం గ్రామానికి చెందిన దావు రాజయ్య(65) కరీంనగర్ లో కూలి పని చేస్తూ జీవిస్తున్నాడు,శుక్రవారం ఉదయం బస్టాండ్ అవుట్ గేట్ వద్ద రాజయ్య రోడ్డు దాటుతుండగా జగిత్యాల డిపోకు చెందిన టీఎస్ 21 టి 5353 నెంబర్ గల ఆర్టీసీ బస్సు డ్రైవర్ అతివేగంగా నడుపుతూ బలంగా ఢీకొట్టడంతో రాజయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు డ్రైవర్ పై కేసు నమోగు చేసి పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ఆగస్టు 01ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవం యువతకు సూచనలు

ప్రొఫెసర్ డా.గంప విజయ్ కుమార్

- కాన్సర్ రాకముందే నివారణ మార్గం ఎంచుకోవాలి
- ఆరోగ్య కరమైన జీవన శైలి ఊపిరితిత్తుల రక్షణకు మొదటి ఔషధం
- తప్పించు కో గలిగే వ్యాధుల్లో ఊపిరితిత్తుల కాన్సర్ ముందు వరుసలో ఉంటుంది






**జగిత్యాల, ఆగస్టు 01, ప్రజాజ్యోతిః**
మన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి జీవనహక్కును, ఆరోగ్యాన్ని కాపాడుకునే హక్కును ప్రసాదించింది. అదే సమయంలో సమాజానికి మేలు చేయడం, ఇతరుల ఆరోగ్యాన్ని గౌరవించడం ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యంగా పేర్కొంది. ప్రజాస్వామ్యపు నాల్గవ స్థంభంగా గుర్తింపు పొందిన మీడియా, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలకు అనుగుణంగా, పత్రికలు ప్రజలకు ఆరోగ్య సంబంధిత హెచ్చరికలు, అవగాహన కార్యక్రమాలు అందించడం ఒక పవిత్ర కర్తవ్యంగా భావించాలి. ఈ నేపథ్యంలో, ప్రతి సంవత్సరం ఆగస్టు 1న జరుపుకునే ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మన యువతకు సూచనలు అందించడం సమాజపరమైన అవసరం.నేటి యువత భవిష్యత్ భారతదేశానికి అద్దం. వీరి శక్తి, సృజనాత్మకత, పట్టుదల దేశాన్ని బలపరుస్తాయి. అయితే అనారోగ్యకర జీవనశైలి, అజాగ్రత్త అలవాట్లు, అవగాహన లోపం కారణంగా వీరు ఊపిరితిత్తుల వ్యాధులకు బలైపోతే, అది వ్యక్తిగత నష్టమే కాక దేశానికి కూడా గాయంగా మారుతుంది. వీధి ఆహారాలు, కల్తీ పదార్థాలు, ఫ్యాషన్ పేరుతో ధూమపానం, మద్యం వంటి అలవాట్లు లంగ్ క్యాన్సర్‌కి పునాది వేస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలు చెబుతున్నట్లుగా, నాణ్యతలేని ఫుడ్ కలర్స్, కెమికల్ ప్రిజర్వేటివ్స్ శరీరానికి నేరుగా విషతుల్యాన్ని కలిగిస్తాయి. దీర్ఘకాలంలో ఇవి ఊపిరితిత్తులపై దాడి చేసి ప్రాణాంతక వ్యాధులను రప్పిస్తాయి.మన దేశంలో ఆహార భద్రతా ప్రమాణాల చట్టం 2006 ప్రకారం కల్తీ పదార్థాలు, రసాయనాలతో కలిపిన ఆహారాన్ని విక్రయించడం నేరం. భారతీయ శిక్షాస్మృతిలో బి ఎన్ ఎస్ఐపిసి సెక్షన్ల ప్రకారం నాణ్యతలేని ఆహారం విక్రయించేవారిపై శిక్షలు విధించే నిబంధనలు ఉన్నాయి. కానీ అమలు లోపం వల్ల వీధుల్లో అమ్మే ఆహారం పర్యవేక్షణ పూర్తిగా జరగడం లేదు. ఈ నేపథ్యంలో యువత స్వయంగా అవగాహన పెంచుకుని, తమ ఆరోగ్యాన్ని రక్షించుకోవాలి.ఇక ఊపిరితిత్తుల క్యాన్సర్ పరంగా గమనిస్తే, కేవలం స్మోకర్లు మాత్రమే కాదు %-% నాన్ స్మోకర్లు, స్త్రీలు, యువత కూడా దీనికి గురవుతారు. గుజరాత్ క్యాన్సర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నివేదిక ప్రకారం 2020-2024 మధ్య 4,397 మంది లంగ్ క్యాన్సర్ రోగులు చికిత్స పొందారు. వారిలో 82 శాతం మంది పురుషులు కాగా, ఎక్కువ మంది ధూమపానం అలవాటు కలిగినవారే. ముఖ్యంగా 40 శాతం కేసులు ముందస్తు దశలు దాటి గుర్తించబడినందువల్ల చికిత్స క్లిష్టంగా మారింది. ఇది నిర్ధారణ లోపం ఎంత ప్రమాదకరమో చూపిస్తుంది.ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు వైద్య నిపుణులు చెబుతున్నట్లుగా, ఎల్ డి సి టి స్క్రీనింగ్ అధిక ప్రమాదంలో ఉన్న వారిలో ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించే ఉత్తమ పద్ధతి. అలాగే , పిఈటి-సిటి బ్రాంకోస్కోపీ, బయోప్సీ వంటి పరీక్షలు నిర్ధారణలో ఎంతో సహకరిస్తాయి. ముందస్తు గుర్తింపు ఉంటే చికిత్స విజయవంతం అవుతుంది.ప్రియమైన యువతకు నేను హృదయపూర్వకంగా చెబుతున్నది ఒక్కటే – “వీధి ఆహారం ఆకర్షణీయంగా కనిపించినా అది విషం వంటిది. డ్రగ్స్, ధూమపానం, మద్యం, కల్తీ పదార్థాలు తక్షణాన ఆనందం కలిగించినా, భవిష్యత్తులో ప్రాణహాని కలిగిస్తాయి. మీరు మీ ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే రేపటి భారతదేశం బలపడుతుంది. మీరు ఆరోగ్యకరమైన ఆహారం ఎంచుకోవాలి, పరిశుభ్రతను పాటించాలి, ప్రతి క్షణం మీ శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి.”ఈ ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మనం చేయాల్సింది కేవలం వ్యాధి గురించి మాట్లాడటం కాదు, నివారణ చర్యలను ఆచరణలో పెట్టడం. చిన్న చిన్న జాగ్రత్తలతో పెద్ద ప్రమాదాలను దూరం పెట్టవచ్చు. సమాజానికి చైతన్యం కలిగించడం మీడియా బాధ్యత, అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత, పాటించడం పౌరుల బాధ్యత. ఈ మూడు సమన్వయం కాగానే ఆరోగ్యకరమైన భారతదేశం నిర్మితమవుతుంది.యువతా, మీ ఊపిరిని కాపాడుకోండి. అది మీ శక్తికి, మీ కలలకు, మీ దేశానికి మూలాధారం. “ఊపిరి జీవానికి మూలం, ఊపిరితిత్తులు రక్షణకు ఆధారం.” “పొగతో ఆటపట్టే ప్రతి క్షణం, ఊపిరితో పోరాడే ప్రతి జీవితం.” “క్యాన్సర్ రాకముందే నివారణ మార్గం ఎంచుకోవడం మన చేతుల్లోనే ఉన్న శక్తి.”

“ఆరోగ్యకరమైన జీవనశైలి, ఊపిరితిత్తుల రక్షణకు మొదటి ఔషధం.” “పొగాకు విడిచి ప్రాణాలను కాపాడటం, భవిష్యత్ తరాలపై మన బాధ్యత.” “ప్రతి శ్వాసను విలువైనదిగా గుర్తించు, ఊపిరితిత్తుల క్యాన్సర్‌కి దూరమై జీవించు.” “తప్పించుకోగలిగే వ్యాధుల్లో ఊపిరితిత్తుల క్యాన్సర్ ముందు వరుసలో ఉంటుంది – నివారణే ఉత్తమ మార్గం.” “సిగరెట్ ఒకటి తాత్కాలిక సాంత్వన, కానీ జీవితకాల శిక్ష.” “శుభ్రమైన గాలి శ్వాసిస్తే, ఆరోగ్యకరమైన భవిష్యత్తు పొందవచ్చు.” “ప్రతి ఊపిరి దేవుని వరం – దాన్ని వ్యర్థం చేయకండి.”

## గిరిజన ఇసుక సొసైటీల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి



**వెంకటాపురం,ఆగస్టు 01(ప్రజాజ్యోతి):**
గిరిజన ఇసుక క్వారీ సొసైటీల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని సొసైటీల కమిటీ సభ్యులు శుక్రవారం వెంకటాపురం మండల కేంద్రంలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద జరిగిన సమావేశంలో అన్నారు.ఈ సందర్భంగా మహిళా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ..ఏజెన్సీ గిరిజనుల అభివృద్దే లక్ష్యంగా వెనుకబడిన ఆదివాసీలను ఆర్థికంగా బలోపేతం చేయడం కొరకు గిరిజన మహిళా సంఘాల ద్వారా సొసైటీలను ఏర్పాటు చేసి గోదావరిలో ఇసుకను వెలికితీసి రాష్ట్ర ప్రభుత్వానికి అమ్మకాలు జరిపే విధంగా నూతన ఇసుక పాలసీ విధానాన్ని తీసుకువచ్చింది.దీంతో ఏజెన్సీ గిరిజనులు ఉత్సాహంతో సొసైటీలను ఏర్పాటు చేసుకొని అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లను ఏర్పాటు చేసుకున్నారు.ఒక్కో సొసైటీలో సుమారు 2వందల నుండి, ఎనిమిది వందల వరకు సభ్యులుగా ఉంటూ స్థానికంగా ఉన్న గిరిజన చట్టాలను,గ్రామపంచాయతీ తీర్మానాలు వంటి నిబంధనలకు లోబడి ఇసుకను రాష్ట్ర ప్రభుత్వ అవసరాలు(గృహ,గృహేతర,ఇతర ప్రభుత్వ పథకాలు)తీరుస్తూ ఉంటాయి.

## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం



**జగిత్యాల టౌన్ ఆగస్టు 1 (ప్రజా జ్యోతి ):**
జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని టీ యు డబ్ల్యూజే (ఐజెయు) జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. వృత్తి పరంగా ఎన్నో ఒత్తిడిలకు లోనవుతూ అనారోగ్యానికి గురవుతున్న జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కోసం జర్నలిస్టు సంక్షేమ నిధిని ఏర్పాటు చేసేందుకు తీర్మానించారు. జిల్లా కార్యవర్గంలో ప్రాతినిధ్యం లేని మండలాల నుండి స్థానిక ప్రెస్ క్లబ్ బాధ్యుల సూచనతో జిల్లా కమిటీ లోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఓటర్ లిస్ట్ లో తప్పులను సవరించి అర్హులైన కొత్త సభ్యులకు సభ్యత్వం ఇస్తూ సభ్యులందరికీ గుర్తింపు కార్డులు అందజేయాలని సమావేశంలో తీర్మానించారు. మండల ప్రెస్ క్లబ్బులను బలోపేతం చేయడంతో పాటు గడువు ముగిసిన మండల ప్రెస్ క్లబ్ ల ఎన్నికలు నిర్వహించేందుకు కన్వీనర్లను నియమించి రెండు నెలలలోగా ఎన్నికలు జరిపేందుకు తీర్మానించారు. జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎలాంటి భేదాభిప్రాయాలకు తావివ్వకుండా జిల్లాలోని సీనియర్ జర్నలిస్టుల సహకారంతో జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా జిల్లా యూనియన్ పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె. సురేంద్ర కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, లక్ష్మణ్ యాదవ్, టీవీ సూర్యం, ఆదిల్, జిల్లా బాధ్యులు సిరిసిల్ల వేణు గోపాల్, హరికృష్ణ, హైదర్, అల్లే రాము, చంద్రశేఖర్, రాజకుమార్, నరేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బాల గంగాధర్ తిలక్ 100వ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు

**- మండల కాంగ్రెస్ నాయకులు పెద్దినేని వెంకటేశ్వరరావు.**

**బయ్యారం,ఆగస్టు 1. ప్రజా జ్యోతిః**భారత స్వాతంత్ర్య పోరాట దిగ్గజాలలో ఒకరైన బాల గంగాధర్ తిలక్ 100వ వర్ధంతి సందర్భంగా ఆయనకు మండల కాంగ్రెస్ నాయకులు పెద్దినేని వెంకటేశ్వరరావు నివాళు లర్పించారు.ఆయన తెలివితేటలు, ధైర్యం స్వరాజ్యం అనే ఆలోచన ప్రజలను ప్రేరేపిస్తూనే ఉన్నాయని అన్నారు.బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేయడానికి తిలక్ చేసిన ప్రయత్నాలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు.ఆయన తెలివితేటలు,ధైర్యం,న్యాయ భావం,స్వయం పాలన అనే ఆలోచన ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయన్నారు.తిలక్ ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని ఎలా రేకెత్తించారో, స్వరాజ్యం మన జన్మహక్కు, దానిని నేను సాధించి తీరుతాను అనే నినాదాన్ని ఎలా ఇచ్చారో పెద్దినేని వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

## భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి

**ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ)**

**వెంకటాపురం ఆగస్టు 01 (ప్రజాజ్యోతి) :**భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కొమరం భీం విగ్రహ ఆవరణలో ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ముఖ్య నాయకుల సమావేశంలో జరిగింది.ఈ సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ సొంది వీరయ్య పాల్గొని మాట్లాడుతూ..తెలంగాణ విభజన వల్ల పార్లమెంట్ నియోజకవర్గం మహబూబాబాద్ వెళ్లిపోవడంతో మహబూబాబాద్ లో బంజారా సామాజిక వర్గానికి చెందిన వారే ఎంపీలు అవుతున్నారని అన్నారు.భవిష్యత్తులో ఎప్పుడు కూడా ఆదివాసి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థుల పోటీ చేసే అవకాశం కనుచూపు మేరలో కనబడడం లేదని అన్నారు.